ప్రకాశం జిల్లా తేది:05.04.2025

డా.బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సంధర్భంగా ఘననివాళులు అర్పించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ A.R దామోదర్ ఐ.పి.యస్ గారు.

సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం కృషి మహనీయుడు డా.బాబు జగ్జీవన్ రామ్ గారు

డా.బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు మరియు పోలీస్ అధికారులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ శ్రీ బాబూ జగ్జీవన్ రామ్ గారు భారత దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆదర్శనేతని, మంచి నాయకుడిగా ప్రజల మనసుల్లో చిరస్మరనీయుడయ్యాడని, భారత పార్లమెంటులో పిన్న వయసులోనే మంత్రిగా సుదీర్ఘ కాలం సేవలు అందించటమే కాకుండా ఉప ప్రధానిగా కూడా వ్యవహరించారన్నారు. అట్టడుగు వర్గాల అభున్నతికి, అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం ఎనలేని పోరాటం చేశారని, భారత రాజ్యాంగంలో సామాజిక న్యాయం అనే అంశాన్ని పొందుపరచడంలో ప్రముఖ పాత్ర పోషించారని, కార్మికుల హక్కులు, వ్యవసాయ అభివృద్ధి, విద్య కోసం అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. మంచి ప్రజానాయకుడిగా, రాజనీతిజ్ఞుడిగా, పరిపాలనాదక్షుడిగా ప్రజలచేత ఆప్యాయంగా "బాబూజీ" అని పిలిపించుకున్నారని, అలాంటి మహనీయుని ఆదర్శాలను పాటిస్తూ సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో AR అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘువేంద్ర, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమణ రెడ్డి, ఎఆర్ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.


Babu Jagjivan Ram
IPS



